సాయి సూర్య TV

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com

ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 41 ఎడిటర్ : పాలగోని రాజేష్ సోమవారం 05 మే-2025 పేజీలు : 8 వెల : 4-00




# భారత్ అమ్ములపొదిలో

# 'ఇగ్లా-ఎస్'లు...

## వీటిని ఎదుర్కోవడం పాక్ కు అంత తేలిక కాదు!

**-రష్యా నుంచి ఇగ్లా-ఎస్ స్వల్ప శ్రేణి క్షిపణుల సేకరణ**

**-భారత్‌కు చేరిన తొలి విడత ఆయుధాలు, వినియోగానికి సిద్ధం**

**-డ్రోన్లు, యుద్ధ విమానాలను కూల్చివేయగల సామర్థ్యం**

**-కొత్తగా 48 లాంచర్లు, 90 క్షిపణులకు టెండర్ విడుదల**

**-పశ్చిమ సరిహద్దుల్లో రక్షణ బలోపేతంపై దృష్టి**



భారత రక్షణ వ్యవస్థను మరింత పటిష్టం చేసే దిశగా కీలక అడుగు పడింది. పొరుగు దేశాల నుంచి పొంచి ఉన్న ముప్పును సమర్థంగా ఎదుర్కొనేందుకు, ముఖ్యంగా స్వల్ప శ్రేణి వాయు రక్షణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకునేందుకు భారత్ చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా రష్యా నుంచి అత్యాధునిక ఇగ్లా-ఎస్ వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ (%ఎూనూ=ూణ%) క్షిపణులను సేకరించింది. ఇప్పటికే కొంత స్టాక్ భారత్‌కు చేరగా, వీటిని వినియోగానికి సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. సైనిక దళాలకు ప్రభుత్వం కల్పించిన అత్యవసర సేకరణ అధికారాలను ఉపయోగించి ఈ క్షిపణులను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. కొన్ని వారాల క్రితమే ఈ ఆయుధ వ్యవస్థలు భారత్‌కు చేరాయి. శత్రువులకు చెందిన యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు, మానవరహిత డ్రోన్లు వంటి గగనతల లక్ష్యాలను తక్కువ ఎత్తులోనే గుర్తించి, ధ్వంసం చేయగల శక్తి ఈ ఇగ్లా-ఎస్ క్షిపణులకు ఉంది. ప్రాథమిక సమాచారం ప్రకారం, సుమారు రూ. 260 కోట్ల వ్యయంతో ఈ కొనుగోలు జరిగినట్లు అంచనా. ముఖ్యంగా దేశ పశ్చిమ సెక్టార్‌లోని సరిహద్దుల వెంబడి వీటిని మోహరించే అవకాశాలున్నాయని రక్షణ వర్గాలు సూచిస్తున్నాయి. ఈ క్రమంలోనే, వాయు రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు భారత సైన్యం తాజాగా మరో ముందడుగు వేసింది. ఫాస్ట్ ట్రాక్ ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిలో కొత్తగా 48 లాంచర్లు, 90 ఇగ్లా-ఎస్ క్షిపణుల కొనుగోలు కోసం టెండర్‌ను విడుదల చేసింది. ఈ ఆయుధ వ్యవస్థలు ఇప్పటికే భారత వాయుసేన అమ్ములపొదిలో కూడా ఉండటం గమనార్హం. దళాలను నిరంతరం యుద్ధ సన్నద్ధతతో ఉంచడంలో భాగంగా ఆయుధాలు, విడిభాగాల సేకరణను ఫాస్ట్‌ట్రాక్ పద్ధతిలో చేపట్టడం ఇటీవల కాలంలో పెరిగింది. భారత సైన్యం 1990ల నుంచే ఇగ్లా క్షిపణులను వినియోగిస్తోంది. కాలక్రమేణా వీటిని ఆధునీకరించి ఇగ్లా-ఎస్ వెర్షన్‌ను అభివృద్ధి చేశారు. ముఖ్యంగా, పొరుగున ఉన్న పాకిస్థాన్ సైన్యం పలు రకాల డ్రోన్లు, మానవరహిత వైమానిక వాహనాలను (%ఖూూ౨%) వినియోగిస్తున్న నేపథ్యంలో, వాటిని సమర్థంగా ఎదుర్కోవడానికి ఇగ్లా-ఎస్ వంటి స్వల్ప శ్రేణి క్షిపణులు అత్యంత కీలకమని భావిస్తున్నారు. వీటితో పాటు, లేజర్ బీమ్ రైడింగ్ వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానం కలిగిన కొత్త తరం ఇగ్లా క్షిపణులపై కూడా భారత్ దృష్టి సారించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, దేశీయంగా అభివృద్ధి చేసిన ఇంటిగ్రేటెడ్ డ్రోన్ డిటెక్షన్ అండ్ ఇంటర్‌డిక్షన్ సిస్టమ్ (%×ణణ×ూ%) వంటి వ్యవస్థలను కూడా మోహరించడం ద్వారా సరిహద్దుల్లో గగనతల రక్షణను మరింత పటిష్టం చేయాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుంది.

## గత ప్రభుత్వం దక్షిణ తెలంగాణకు చేసిన అన్యాయం స్పష్టంగా కనిపిస్తోంది:

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

**-మిర్యాలగూడలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో మంత్రి ఉత్తమ్ సమీక్ష**

**-ఎస్సెల్బీసీ ప్రాజెక్టు పూర్తి, కందమల్ల పునఃప్రారంభంపై హామీ**

**-గత ప్రభుత్వం కాళేశ్వరంపైనే దృష్టి పెట్టిందన్న ఉత్తమ్-దక్షిణ తెలంగాణ ప్రాజెక్టులను విస్మరించారని విమర్శ**




ఎస్సెల్బీసీ (శ్రీశైలం ఎడమ గట్టు కాలువ) సొరంగ మార్గం ప్రాజెక్టును ఎలాగైనా పూర్తి చేస్తామని, నిలిచిపోయిన కందమల్ల ప్రాజెక్టు పనులను తిరిగి ప్రారంభిస్తామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. మిర్యాలగూడలో ఆయన ఉమ్మడి నల్గొండ జిల్లా అధికారులతో సాగునీటి ప్రాజెక్టులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం కేవలం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే అధికంగా దృష్టి సారించిందని, దీనివల్ల దక్షిణ తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. ఎస్సెల్బీసీ, దేవాదుల వంటి ప్రాజెక్టులను పూర్తి చేయడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆయన విమర్శించారు. అంతేకాకుండా, పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా ప్రాజెక్టుల విషయంలోనూ తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శించారని ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సాగునీటి ప్రాజెక్టులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందులో భాగంగానే ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి రంగం కోసం ప్రత్యేకంగా రూ. 23 వేల కోట్ల రూపాయలను కేటాయించినట్లు ఆయన గుర్తుచేశారు. ఈ నిధులతో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాతో పాటు దక్షిణ తెలంగాణలోని ఇతర జిల్లాల సాగునీటి అవసరాలు తీర్చడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉత్తమ్ కుమార్ రెడ్డి వివరించారు.

## ఏపీ సర్కార్ మరో కీలక ఒప్పందం..

**-సీఎం చంద్రబాబు ఆసక్తికర ట్వీట్**

ఏపీలోని కూటమి ప్రభుత్వం భారీ పెట్టుబడులే లక్ష్యంగా దూసుకెళ్తోంది. ఈ క్రమంలో తాజాగా మరో ప్రముఖ సంస్థతో కీలక ఒప్పందం చేసుకుంది. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ప్రకటించారు. ఇండియాలోనే మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్ ల్యాండ్‌ను ప్రజల రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి %+శీూ్రా% క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో ఏపీ ప్రభుత్వం చారిత్రాత్మక అవగాహన ఒప్పందం చేసుకుందని చంద్రబాబు నాయుడు ట్వీట్ చేశారు. "భారతదేశపు మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ అయిన క్రియేటర్‌ల్యాండ్‌ను ప్రజల రాజధాని అమరావతిలో ప్రారంభించడానికి %+శీూ్రా% క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో చారిత్రాత్మక అవగాహన ఒప్పందం కుదుర్చుకుందని ప్రకటించడానికి సంతోషంగా ఉంది. 25వేల ఉద్యోగాలను సృష్టించే లక్ష్యంతో ఈ ప్రాజెక్ట్ ఎఫ్‌డీఐని ఆకర్షించడానికి, పెద్ద ఎత్తున అభివృద్ధిని తీసుకురావడానికి, స్థానిక ప్రతిభను క్రియేట్ ఇన్ ఏపీ %ఒ% క్రియేట్ ఫర్ ది వరల్డ్‌కు శక్తివంతం చేయడానికి సిద్ధంగా ఉంది. ఈ ప్రపంచ స్థాయి సృజనాత్మక టౌన్‌షిప్ చలనచిత్రం, గేమింగ్, సంగీతం, వర్చువల్ ప్రొడక్షన్, లీనమయ్యే కథ చెప్పడం, ఏఐ (%ూ×%) ఆధారిత కంటెంట్‌కు కేంద్రంగా ఉంటుంది. అత్యాధునిక మౌలిక సదుపాయాలు, ప్రపంచ భాగస్వామ్యాలు, మన యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటర్‌ల్యాండ్ అకాడమీతో ఏపీ సృజనాత్మక, డిజిటల్ పరిశ్రమలకు ప్రపంచ గమ్యస్థానంగా మారనుంది" అని సీఎం చంద్రబాబు రాసుకొచ్చారు



## మీరు కోరుకున్నది జరుగుతుంది:



పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం మెజారిటీ ప్రజలు పాకిస్థాన్ పై ప్రతీకారం కోరుకుంటున్న తరుణంలో రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలు ఏది ఆకాంక్షిస్తున్నారో అది ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కచ్చితంగా జరుగుతుందని రాజ్‌నాథ్ సింగ్ భరోసా ఇచ్చారు. భారత్ వైపు వక్ర దృష్టి సారించే వారికి సైన్యంతో కలిసి గట్టిగా బుద్ధి చెప్పడం తన బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు. జమ్మూ కశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెరిగిన తరుణంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "రక్షణ మంత్రిగా, మన సైనికులతో కలిసి పనిచేస్తూ దేశ సరిహద్దులను కాపాడటం నా బాధ్యత. అలాగే, మన దేశం వైపు దుష్ట ఆలోచనలతో చూసే వారికి సాయుధ బలగాలతో కలిసి తగిన జవాబివ్వడం కూడా నా బాధ్యతే" అని ఆయన పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ పనితీరు, ఆయన దృఢ సంకల్పం, నిర్ణయాలు తీసుకునే విధానం ప్రజలందరికీ సుపరిచితమేనని, ప్రజల మనోభావాలకు అనుగుణంగానే చర్యలు ఉంటాయని ఆయన పరోక్షంగా సూచించారు. పహల్గామ్ దాడికి పాల్పడిన ఉగ్రవాదులకు సరిహద్దు ఆవలి నుంచి సంబంధాలున్నాయని భారత్ ఇప్పటికే ఆరోపించింది. ఈ నేపథ్యంలో పాకిస్థానీయులకు వీసాలు నిలిపివేయడం, సింధు జలాల ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేయడం వంటి చర్యలను భారత్ చేపట్టింది. గత కొద్ది రోజులుగా నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ దళాలు అనేకసార్లు కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించగా, భారత సైన్యం సమర్థవంతంగా తిప్పికొట్టింది. ప్రస్తుత పరిస్థితుల్లో రక్షణ మంత్రి చేసిన వ్యాఖ్యలు, భవిష్యత్తులో భారత్ వైఖరి ఎలా ఉండబోతుందనే దానికి సంకేతంగా నిలుస్తున్నాయి

## ఆపరేషన్ 'కగార్' ఆగదు...

**-మావోయిస్టులతో మాటల్లేవ్- బండి సంజయ్**



దేశంలో మావోయిస్టుల ఏరివేతకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ కగార్' ను నిలిపివేయాలంటూ కొన్ని రాజకీయ పక్షాలు, పౌర సమాజం నుంచి డిమాండ్లు వస్తున్న వేళ, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. మావోయిస్టులతో ఎలాంటి చర్చలు జరిపే ప్రసక్తే లేదని ఆయన కుండబద్దలు కొట్టారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవల ఈ ఆపరేషన్‌పై స్పందించిన తర్వాత నెలకొన్న రాజకీయ చర్చల నేపథ్యంలో బండి సంజయ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. కరీంనగర్‌లోని కొత్తపల్లిలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న బండి సంజయ్ కుమార్, ఆపరేషన్ కగార్ మరియు మావోయిస్టులతో చర్చల అంశంపై కేంద్ర ప్రభుత్వ వైఖరిని స్పష్టం చేశారు. "తుపాకీ చేతపట్టి అమాయకులను పొట్టనపెట్టుకున్నవాళ్లతో చర్చలు ఉండవు. వారితో మాటలు లేవు... మాట్లాడుకోవడాలు లేవు" అని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. మావోయిస్టులను చట్టవిరుద్ధ సంస్థగా ప్రకటించిందే కాంగ్రెస్ పార్టీ అని ఆయన గుర్తు చేశారు. నక్సల్స్ హింసాత్మక చర్యల వల్ల ఎంతో మంది రాజకీయ నాయకులు, అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయారని బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. "కాంగ్రెస్, బీజేపీ, టీడీపీ సహా ఎన్నో పార్టీల నేతలను మందుపాతరలు పెట్టి చంపారు. అమాయక గిరిజనులను ఇన్‌ఫార్మర్ల నెపంతో అన్యాయంగా కాల్చి చంపి ఎన్నో కుటుంబాలకు మావోయిస్టులు తీరని శోకాన్ని మిగిల్చారు" అని ఆయన తెలిపారు. ఆయుధాలు వీడితే తప్ప మావోయిస్టులతో చర్చలు జరపబోమని ఆయన తేల్చిచెప్పారు.

కొన్ని రాజకీయ పక్షాలు, ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మావోయిస్టులతో చర్చలు జరపాలని పోటీ పడుతున్నాయని బండి సంజయ్ ఆరోపించారు. రాష్ట్రంలో ఆరు గ్యారంటీల అమలులో వైఫల్యాన్ని కప్పిపుచ్చుకునేందుకే కాంగ్రెస్ ఇలాంటి అంశాలను తెరపైకి తెస్తోందని విమర్శించారు. శాంతి భద్రతల సమస్యను రాజకీయం చేయడం సరికాదని హితవు పలికారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై ఎన్‌డీఎస్‌ఏ (%చీణూూ%) నివేదిక ఇచ్చినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఆయన ప్రశ్నించారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేంద్రానికి లేఖ రాయనున్నారన్న వార్తల నేపథ్యంలో, బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా చర్చనీయాంశమయ్యాయి. మావోయిస్టుల విషయంలో కేంద్రం కఠినంగానే వ్యవహరిస్తుందని, చర్చలకు ఆస్కారం లేదని ఆయన వ్యాఖ్యల ద్వారా స్పష్టమవుతోంది.

# ఉత్సవాలకు ముస్తాబైన శ్రీ రేవన సిద్దేశ్వర స్వామి దేవాలయం - 5-5-2025 నుండి 7-5-2025 వరకు







సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఝురాసంగం)

ఝురాసంగం మండల పరిధిలోని ఈదులపల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ జగద్గురు రేవణ సిద్ధేశ్వర స్వామి చండికంభ మాత సమేత జయంతి మహోత్సవ వేడుకలు 05-5-2025 నుండి 7-5-2025 వరకు అనగా మూడు రోజులు ఘనంగా జరుపబడునని ఆలయ కమిటీ, గ్రామ ప్రజలు,భక్త బృందం వారు తెలిపినారు. ఈ మూడు రోజులు కార్యక్రమంనకు విచ్చేయుచున్న పూ్యజులు శివాచార్య మహస్వములు,మహారాజులు

1. ష "బ"శ్రీ 108 శ్రీ గురు శివయోగి శివ చార్య మహాస్వామి జంగమయ్య గుట్ట తంగెడుపల్లి..
2. శ్రీ శ్రీ శ్రీ 1008 వైరాగ్య శిఖామణి అవధూత గిరి మహారాజ్
3. శ్రీ శ్రీ శ్రీ ష "బ్ర"108వీరేశ్వర శివాచార్య మహారాజ్ హీరేమట్ - ధనసిరి
4. శ్రీ శ్రీ శ్రీ ష"బ"చంద్రశేఖర శివాచార్య మహారాజ్



బేమల్ ఖేడ్

5. శ్రీ శ్రీ శ్రీ బసవలింగా అవధూత గిరి మహారాజ్ మల్లన్నగుట్ట ఆశ్రమం..

కార్యక్రమ వివరములు

తేది 05-5-2025సోమవారం

ఉదయం5:30నిముషాలకు సుప్రభాత సేవ

ఉదయం6:30నిముషాలకు గ్రామ శ్రీ సిద్ధేశ్వర మటం నుండి స్వామి వారి పాదుకలను మంగళ



వైయిద్యములతో మరియు భజన భక్తిగితలను ఆలపిస్తూ మందిరమునకు తీసుకొనిపోవుట..

తేది 6-5-2025 మంగళవారం నాడు కార్యక్రమాలు కలవు అలాగే 7-5-2025 బుధవారం రోజున ఉదయమున కార్యక్రమాలు కలవు కనుక వివిధ గ్రామాల ప్రజలు, భక్తులు వచ్చి విజయవంతం చేయాలని ఆలయం నిర్వహకులు మాతృ శ్రీ మఠం శివలీలమ్మ గ్రామ పెద్దలు కోరారు

# సనాతన ధర్మ జాగృతం కోసమే నగర సంకీర్తన

(జహీరాబాద్, మే 4:¬సూర్య టుడే న్యూస్ ప్రతినిధి నిద్రావస్థలో కూరుకుపోయిన సనాతన సమాజాన్ని జాగృతం చేయడమే నగర సంకీర్తన ముఖ్య ఉద్దేశమని స్థానిక హరేకృష్ణ మూమెంట్ ప్రతినిధి డాక్టర్ వినోద్ ప్రభుజీ తెలియజేసారు. జహీరాబాద్ పట్టణం లోని భవాని మందిరంలో 153 వ నగర సంకీర్తన అనంతరం ఏర్పాటు చేసిన సత్సంగ సభలో పాల్గొని ఆయన ప్రవచించారు. విభిన్న సంస్కృతులు, జాతులు కలగలిసిన భారత దేశంలో జాతుల మధ్య వైరుధ్యాలు పెరిగిపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అయితే సనాతన ధర్మం ఇలాంటి దురాకృతాలను ఎంతమాత్రం సహించబోదని హెచ్చరించారు. యుద్ధరంగం నుండి నిష్క్రమించి అపకీర్తి మూటగట్టుకోవడం మృత్యువు కన్నా హీనమైనదని శ్రీకృష్ణుడు అర్జునునికి ఉపదేశించారని ఇదే క్రమంలో సమ సమాజ స్థాపనకై ప్రతి ఒక్కరు కంకణ బద్దులై ముందుకు వెళ్లాల్సిన అవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ఇటీవల జరిగిన హృదయ విదారక సంఘటన పట్ల విశ్వమంతా చలించి పోయిందని ఈ దురాగతాల పట్ల యావత్ సమాజం చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. ఒక్కో యుగంలో ఒక్కొక్క తారక మంత్రం విశిష్టతలను తెలియజేస్తూ కలియుగంలో హరేకృష్ణ మహామంత్రమే దైవ సన్నిధికి మార్గమని హితవు పలికారు. ప్రతినిత్యం హరేకృష్ణ మంత్రఉచ్చారణతో పాటు నగర సంకీర్తన లో పాలుపంచుకోవాలని ఆయన భక్తులను కోరారు.



అంతకుముందు సంకీర్తన బృందం రాచన్నపేట్ వీధుల్లో శ్రీ కృష్ణ కీర్తనలు పాడుతూ శోభయాత్ర నిర్వహించారు. ఆధ్యాత్మిక వాతావరణం లో జరిగిన ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పురుషులు, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

# విజయవంతంగా ముగిసిన యేసుక్రీస్తు జీవిత చరిత్ర నాటకం ప్రదర్శనలు





(జహీరాబాద్ ¬సూర్య టుడే న్యూస్ ప్రతినిధి

జహీరాబాద్ మండల పరిధిలోని అల్గోల్ గ్రామంలో యేసుక్రీస్తు సంపూర్ణ జీవిత చరిత్ర వీధి నాటకం ప్రదర్శనలు విజయవంతంగా ముగిశాయి. ఏప్రిల్ 27 న ప్రారంభం సందర్భంగా యేసుక్రీస్తు దైవ సేవకులు జిల్లా అధికారి రెవరెండ్ సుకుమార్ సంఘ కాపరి సుందర్ రాజ్ సమక్షంలో యేసుక్రీస్తు వాసులు చిన్నలు, పెద్దలు ప్రతి ఒక్కరు పాల్గొని జెండా తో ఆటపాటలతో యేసుక్రీస్తు సంపూర్ణ జీవిత చరిత్ర వీధి నాటకం ను ప్రారంభించారు. యేసుక్రీస్తు సంపూర్ణ జీవిత చరిత్ర వీధి నాటకం యేసుక్రీస్తు దైవ సేవకులు చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేయించి ప్రారంభించారు. శనివారం రోజు ఘనంగా నాటకం ను ముగింపు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామస్థులు యువత యువకులు యేసుక్రీస్తు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# బేతెస్ధ పరిశుద్ధాత్మ ప్రార్ధన మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం విజయవంతం

సూర్య టుడే న్యూస్ ప్రతినిధి నారాయణ ఖేడ్)

నారాయణఖేడ్ లోని చర్చి స్థానిక పాస్టర్ మల్లేష్ యాదవ్ ఆధ్వర్యంలో వారు నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా పూర్తయింది అన్నారు. ఆదివారం మధ్యాహ్నం 12 : 30 నిమిషాలకు స్థలం జగన్నాథ్ పూర్ కట్టెల మిషన్ వెనుకల చర్చి దగ్గర నిర్వహించబడింది అన్నారు. ఈ సందర్బంగా పాస్టర్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ చుట్టుపక్కల నుండి ప్రజలు వచ్చి ఉచిత కంటి పరీక్ష చేయించుకున్నాడం జరిగింది అన్నారు. ఉచిత కంటి పరీక్ష ఏర్పాటుచేసిన పాస్టర్ మల్లేష్ యాదవ్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంఘస్తులు డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ శ్రీ శ్రీ దుర్గా భవాని జాతర మహోత్సవం

సూర్య టుడే న్యూస్ ప్రతినిధి కోహిర్)



కోహిర్ మండలం నాగిరెడ్డి పల్లి లో జరుగుతున్న శ్రీ దుర్గా భవాని మాత జాతర ఉత్సవాలకు మాజీ మంత్రులు హరీష్ రావు, సబితా ఇంద్రారెడ్డి,,స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ ,మాజి జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్ రెడ్డి లతో తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ అమ్మవారి దయతో రాష్ట్రం బాగుండాలని ఆకాంక్షించారు.రానున్న రోజుల్లో గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ లు గుండప్ప ,రామకృష్ణ రెడ్డి,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్,కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝురసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,పాక్స్ చైర్మన్ స్రవంతి అరవింద్ రెడ్డి,ఆలయ కమిటీ , గ్రామస్థుల తదితరులు పాల్గొన్నారు....

.

# ఘనంగా ప్రవీణ్ జన్మదిన వేడుకలు కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబ సభ్యులు బంధువులు,,,,

సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ,నాగలి గిద్ద)

నాగలి గిద్ద మండలంలోని వల్లూరు గ్రామానికి చెందిన మీదొడ్డి శంకర్ చంద్రమ్మ దంపతుల మొదటి కుమారుడు మీదొడ్డి ప్రవీణ్ జన్మదిన వేడుక కార్యక్రమం కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ప్రవీణ్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ వేడుక కార్యక్రమం లో బంధువులు స్నేహితులు తదితరులు పాల్గొన్నారు.





# మరోసారి మానవత్వం చాటుకున్న మాజీ మంత్రి హరీష్ రావు!

సూర్య టుడే న్యూస్ ప్రతినిధి సంగారెడ్డి)

మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మరోసారి మానవ త్వం చాటుకున్నారు. సదాశివపేట మండలం పెద్దాపూర్ సమీపంలో ముంబై నేషనల్ హైవేపై లారీ బోల్తాపడటంతో రెండు కార్లు ధ్వంసం అయ్యాయి. ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. అక్కడ ఉన్న పరిసరాలు భయాంకరంగా మారాయి. ప్రమాదం జరగడంతో క్షతగాత్రులు అర్తనాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంతా ల్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఇదే సమయంలో జహీరాబాద్ పర్యటనకు వెళ్తున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్‌రావు ఈ ప్రమాదాన్ని చూసి ఆగిపో యారు. ఒక్క క్షణం ఆగ కుండా వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. తన పక్కన ఉన్న సిబ్బందిని, స్థానికులను అప్రమత్తం చేశారు. అప్పటికే గాయపడ్డవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్వయంగా తన వాహనంలో క్షతగాత్రులను ఎక్కించి, చికిత్స నిమిత్తం దగ్గరలోని ఆస్పత్రికి హరీష్‌రావు తరలించారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలతో మాట్లాడి ప్రమాద పరిస్థితులను వివరించారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని హరీష్‌రావు సూచించారు. హరీష్‌రావు చూపిన చొరవతో బీఆర్ఎస్ నేతలు, ప్రజలు ప్రశంసిం చారు. తనకు రాజకీయ ప్రయోజనాల కన్నా ప్రజల ప్రాణాలే ముఖ్యమనేలా హరీష్‌రావు చర్యలు చేపట్టారని బీఆర్ఎస్ నేతలు కొనియాడారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

# కిలోమీటర్ దూరం వ్యవసాయ బోర్ల నుండి నీటిని తెచ్చుకొంటున్న తండా ప్రజలు.

## -మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి.







సదాశివ పేట) సూర్య టుడే న్యూస్ ప్రతినిధి

సదాశివపేట మండలం తంగడపల్లి తండాలో గత ఆరు నెలలుగా సర్వీస్ వైర్ చెడిపోయి మంచినీటి సమస్య ఏర్పడింది. ఈ సమస్యను గ్రామ పరిపాలన అధికారి కార్యదర్శి కి, విద్యుత్ ఏఈ కి పలుమార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదు. వేసవిలో ఎండలు ఎండుతున్నాయి. జిల్లా యంత్రాంగం మంచినీటి సమస్య తలెత్తకుండా ప్రజల దాహార్తిని తీర్చాలని ఒక వైపు చెబుతున్న, మండల స్థాయి అధికారులు పట్టించుకోవడం లేదు. తంగడపల్లి తాండా ప్రజలు గత ఆరు నెలలుగా కిలోమీటర్ దూరం ఉన్నటువంటి వ్యవసాయ బోర్ల నుండి నీటిని తెచ్చుకొని దాహార్తిని తీర్చుకుంటున్నటువంటి పరిస్థితి ఉంది. అధికారులు వెంటనే చోరవ చూపి తండావాసుల మంచినీటి సమస్యను పరిష్కరించాలి. లేనియెడల పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తాం అన్నారు.

# ఆలయ నిర్మాణానికి పుల్కల్ ఎస్సై రూ 25 వేలు ఆర్థిక సాయం





పుల్కల్ ప్రాంతీయ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి

పుల్కల్ మండల పరిధిలోని గొంగలూరు గ్రామంలో ఉన్న దుర్గా భవాని మాత ఆలయం పూర్తిగా శిథిలావస్థకు చేరడంతో అట్టి ఆలయాన్ని పునరుద్ధించేందుకు గ్రామస్తులు ముందుకు వచ్చారు. దీంతో ఆలయాన్ని పూర్తిగా తొలగించి నూతన ఆలయ నిర్మాణం కోసం భూమి పూజ కూడా చేయడం జరిగింది. అట్టి నూతన ఆల నిర్మాణానికి భారీ మొత్తంలో ఖర్చు రావడంతో ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు అందరూ కలిసి గ్రామంలో చందాలు వసూలు చేసినప్పటికీ రూపాయలు సరిపోకపోవడంతో ఇతర రాజకీయ నాయకుల పార్టీల నాయకులకు కానీ తమ వంతు సాయం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న పుల్కాలు ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ తమ వంతు సహాయం కింద ఆలయానికి సంబంధించిన వివిధ రకాల. వస్తువులైన ఇసుక కంకర సిమెంటు రాడ్డు తదితర వస్తువులను ఇప్పిస్తామని పుల్కల్ ఎస్సై పాటిల్ క్రాంతి కుమార్ అన్నారు అని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఇలాంటి పురాతన మందిరాలకు ఆర్థిక సాయం అందించిన పుల్కల్ ఎస్సై కి వారు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇకముందు కూడా ఇలాంటి మంచి కార్యక్రమాల్లో తమ వంతు సాయం అందించి ప్రతి ఒక్కరికి కుల మతాలు భేదాలు లేకుండా అన్ని వర్గాల ప్రజలకు సమాన అన్యాయం జరిగే విధంగా తమ వంతు సహాయం అందించి ఆదుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొన్న వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ ,సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి , జిల్లా డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా.సిద్దం.ఉజ్వల్ రెడ్డి





సూర్య న్యూస్ మే 04 :
సంగారెడ్డి పట్టణంలోని రెడ్లస్ ఇన్ లో ఆదివారం సంగారెడ్డి జిల్లా ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడానికి ప్రతి కార్యకర్త సమర్ధవంతంగా పాత్ర పోషించాలన్నారు. సంస్థాగత ఎన్నికలు పార్టీలో నూతన ఉత్సాహాన్ని నింపాలని,ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ,పార్లమెంట్ సభ్యులు సురేష్ శెట్కార్ , శాసనసభ్యులు సంజీవరెడ్డి ,రామ్మోహన్ రెడ్డి ,తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి ,స్పోర్ట్స్ చైర్మన్ శివసేన రెడ్డి ,ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం. ఉజ్వల్ రెడ్డి గారు,గ్రంథాలయ చైర్మన్ అంజయ్య ,జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఎ.చంద్రశేఖర్ ,మెదక్ పార్లమెంటు ఇంచార్జీ నీలం మధు, నర్సాపూర్ ఇంచార్జీ ఆవుల.రాజి రెడ్డి,మాజీ టిజిఐడిసి చైర్మన్ మహ్మద్.తన్వీర్ ,శశికళ యాదవ రెడ్డి,ధనలక్ష్మి సంగారెడ్డి జిల్లా అన్ని నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ మండలాల అధ్యక్షులు,మాజీ యం.పి.పిలు,మాజీ జెడ్పీటీసీలు,ప్రజాప్రతినిధులు,మహిళా కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## సమస్యలు పరిష్కరించండి'

తుర్కయంజాల్-సూర్య టుడే:తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ సాయినాథ్ కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలనిఆదివారం బొక్క వంశీధర్ రెడ్డి తో కలసి సాయినాథ్ కాలనీ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి స్థానికులు వినతిపత్రం అందజేశారు. గతంలో వేసిన తాగునీటి పైప్‌లైన్ శిథిలావస్థకు చేరుకున్నదని నూతనంగా వాటర్ లైన్ మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. అలాగే రోడ్ల కోసం నిధులు మంజూరు అయినా పనులు సాగడం లేదని, వెంటనే పనులు జరిగేలా చూడాలని విన్నవించారు. స్థానికుల సమస్యలు విన్న ఎమ్మెల్యే రంగారెడ్డి త్వరితగతిన పనులు చేయిస్తానని హామీ ఇచ్చినట్లు నేతలు తెలిపారు. సాయినాథ్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు జె. నాగేందర్,ప్రధాన కార్యదర్శి వి. మల్లా రెడ్డి, కోశాధికారి ఆర్ సాంబయ్య, కమిటీ సభ్యులు పాల్గొన్నారు





# కర్రోతు దాతృత్వం...

## రూ.90వేల ఇతోధిక సాయం

### - శ్రీ వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయానికి ఏపి మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు రూ.90వేలు వితరణ

- భోగాపురం:
ఏపీ మార్క్ ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు భారి విరాళం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. సమాజహితమే అభిమతంగా సహృదయంతో సాయం కోరి వచ్చిన వారికి ఆర్థిక సాయం చేసి తన పెద్ద మనసు చాటుకున్నారు. నెల్లిమర్ల మండలం సారిపల్లి గ్రామంలో శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయం నిర్మాణం కొరకు పోలిపల్లి స్వగృహం వద్ద ఆలయ కమిటీ సభ్యులకు 90,000 (తొంభై వేలు)విరాళంను నెల్లిమర్ల నియోజకవర్గం టీడీపీ ఇంఛార్జి , ఏపీ మార్క్‌ఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు అందజేసారు. ఈ కార్యక్రమంలో విశాఖ నార్త్ పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్ , డెంకాడ మాజీ జెడ్పిటిసి పతివాడ అప్పలనారాయణ , పార్లమెంట్ అధికార ప్రతినిధి గేదెల రాజారావు , ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఆదర్శ వృద్ధాశ్రమంలో ఘనంగా కుర్మేటి ప్రణయ్ జన్మదిన వేడుకలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 4
చింతపల్లి మండలం కురుమేడు గ్రామానికి చెందిన కుర్మెటి ప్రణయ్ 5వ పుట్టినరోజును చింతపల్లి మండల కేంద్రంలోని ఆదర్శ వృద్ధాశ్రమంలో ఆదివారం జరుపుకున్నారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు బోజనాలు ఏర్పాటు చేశారు. వృద్దులకు పండ్లతో బాటు మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం వృద్ధులు ప్రణయ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వృద్ధాశ్రమం నిర్వాహకురలు ఎస్. శంకరాచారి మాట్లాడుతూ వృద్ధులను సాకడం చాలా కష్టతరమైన విషయమని, ఆశ్రమంలో వృద్ధులకు తగిన సౌకర్యాలు,వైద్యం తదితర ఏర్పాటు చేశానని అన్నారు. వృద్ధుల పోషణార్థం దాతలు ముందుకు వచ్చి ఆదర్శ వృద్ధాశ్రమానికి సహకరించాలని ఆయన కోరారు. ప్రణయ్ తండ్రి కుర్మెటి అభిలాష్ మాట్లాడుతూ తన కుమారుడి పుట్టినరోజు వేడుకలను వృద్ధుల మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని ఇలాంటి పుట్టిన రోజులు ఎన్నో జరుపుకుంటూ వృద్ధాశ్రమానికి సహాయ సహకారాలు అందిస్థానని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమేటి రాములు, అభిలాష్, చింటు, అఖిల, జగన్, ఆశ్రమ వృద్దులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

### -జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్



నంద్యాల
ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసే నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి వుందని జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జొన్నల కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు గాను ఇప్పటివరకు 5000 మెట్రిక్ టన్నుల జొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా 25 వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్ర పరిధిలో వ్యవసాయ సిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేసుకున్న తర్వాతనే జొన్నలు అన్లోడింగ్ కి తీసుకొచ్చేలా రైతులకు తెలియజేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఎలాంటి షెడ్యూల్ చేయకుండా జొన్నలు తీసుకొస్తే సంబంధిత రైతుల జొన్నలు కొనుగోలు చేయబడవని తెలిపారు. షెడ్యూల్ చేయించుకున్న ప్రతి రైతు తమ పత్రాలు అనగా ఆధార్, బ్యాంకు పాస్ బుక్ మరియు పొలం పాస్ బుక్ ను కచ్చితంగా తీసుకురావడంతో పాటు అపాయింట్ చేసిన ఏజెన్సీ వారికి ఇచ్చి ఆన్లైన్లో ట్రక్ షీట్ జనరేట్ చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ జొన్నల వెహికిల్స్ ని అన్లోడింగ్ గోడౌన్ కి తీసుకొని వచ్చి రెండు మూడు రోజులు నిరీక్షించవద్దని జేసీ తెలిపారు. రైతులెవ్వరు అపోహలకు గురికావద్దని, %ఖీూ% నాణ్యతా ప్రమాణాల ప్రకారము ఉన్న ప్రతి రైతు జొన్నలను కొనుగోలు చేస్తామని జేసీ వివరించారు.

## సి హెచ్ వో సమస్యలను మానవత్వంతో పరిష్కరించాలి

### - ఏపిఎన్జిఓ భోగాపురం అధ్యక్షులు కొమ్మూరు దుర్గారావు

- భోగాపురం:
వారం రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమస్యలను మానవత్వతముతో పరిష్కరించాలని ఏ. పి. ఎన్. జి. ఓ. భోగాపురం అధ్యక్షులు కొమ్మూరు దుర్గారావు ప్రభుత్వాన్ని కోరారు. గ్రామ స్థాయిలో ఆరోగ్య కార్యక్రమాల్లో కీలక పాత్ర వహిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ డిమాండ్స్ న్యాయ పరంగా ఉన్నాయని ఆయన తన అభిప్రాయం వ్యక్తం చేసారు. ముఖ్యంగా ప్రభుత్వం వీరికి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వరిస్తున్న వీరికి ప్రత్యేక జాబ్ చార్ట్ లేదని అన్నారు. వీరికి ఇస్తున్న వేతనాలకు 23 శాతం జోడించి జీతాలను ఇవ్వాలని కోరారు. హెల్త్ వెల్నెస్ కేంద్రాల నిర్వహణ కోసం , ఇళ్లను అద్దెకు తీసుకొని అద్దె మొత్తాలను నెల నెలా చెల్లించకపోవడం వలన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ చెల్లించుకోవలసి వస్తుందని ఎన్. జి. ఓ అధ్యక్షులు దుర్గారావు ఆవేదన వెళ్లగక్కారు..పి. ఎఫ్ . సౌకర్యం కల్పించాలని కోరారు..ఇప్పటికయినా ప్రభుత్వం సి. ఎచ్. ఓ.. సంఘాన్ని చర్చలకు పిలిచి వారి సమస్యలు పరిష్కరించాలని దుర్గారావు విన్నవించారు.

## నీట్ పరీక్షలను తనిఖీ చేసిన ఇంచార్జ్ కలెక్టర్ సేతు మాధవన్



- విజయనగరం:
పట్టణంలోని నీట్ పరీక్షా కేంద్రాన్ని జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఎస్. సేతు మాధవన్ ఆదివారం పరిశీలించారు. ఆయన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేశారు. పరీక్షా ఏర్పాట్లు, విద్యార్థులకు ఏర్పాటు చేసిన సౌకర్యాలు, భద్రత, బందోబస్తు తదితర ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, ఎటువంటి తప్పిదాలు జరగకూడదని అధికారులను ఆదేశించారు. ఇంచార్జ్ కలెక్టర్ వెంట డి ఈ ఓ మాణిక్యం నాయుడు, పరీక్ష కేంద్ర%శీ% ఇంచార్జ్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు ఉన్నారు.

## పేద విద్యార్థులకు ల్యాప్ ట్యాప్ అందజేసిన పెనుమత్స



- నెల్లిమర్ల:
శాసనమండలి సభ్యులు డాక్టర్ పి వి వి సూర్య నారాయణ రాజు (పెనుమత్స సురేష్ బాబు) సతీమణి పెనుమత్స రోజారాణి జయంతిని స్మరించుకుంటూ ఉత్తమ ప్రతిభ కనబరచిన పేద విద్యార్థులు గంట్యాడ మండలం, కొర్లాం గ్రామానికి చెందిన కుమారి గణరాజు హిమవర్షిణి , జరజాపేటకు చెందిన ఇంజనీరింగ్ విద్యార్థిని కుమారి చింతకాయల హారికలకు వారి తదుపరి సాంకేతిక విద్యకు ఉపయోగపడే విధంగా డెల్ ల్యాప్ టాప్ లను అందజేశారు. బీఎస్సీ నర్సింగ్ కోర్సు చేస్తున్న విద్యార్థిని మొయిద గ్రామానికి చెందిన కుమారి అల్లాడ మేఘనకు ఆర్థిక సాయం అందజేశారు.

# మతోన్మాద పాక్ ముష్కరులు మూల్యం చెల్లించుకోక తప్పదు

**- హెచ్.దుర్గా ప్రసాద్(ఎండీ,బహుజన టైమ్స్)**

**-ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ పాకిస్తానీయుల ఉగ్రవాదాన్ని అంతం చేయాలి.**

**-పర్యాటకుల మృతికి ఘన నివాళి,సంతాపం.**



కర్నూలు /హైదరాబాద్

జమ్ముకాశ్మీర్ పహల్గాంలో మతోన్మాద పాక్ ఉగ్రవాదులు పర్యాటకులపై విచక్షణారహితంగా హింసించి మృతులకు కారణమైన వారిని భవిష్యత్తులో ఇలాంటి వాటిని పూనుకోవాలనే ఆలోచన రాని విధంగా ప్రధాని కీలకమైన చర్యలు తీసుకోవాలని బహుజన టైమ్స్ ఎండీ, ఎడిటర్ హెచ్.దుర్గా ప్రసాద్ అన్నారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ మరణించిన హిందువుల ఆత్మలకు శాంతి చేకూరాలన్నారు.పర్యాటకులపై కాల్చి చంపిన పాక్ ముష్కరులు మూల్యం చెల్లించక తప్పదని తీవ్రంగా హెచ్చరిస్తూ,ఆగ్రహం వ్యక్తం చేశారు. సుందరం ప్రదేశమైన జమ్ము కాశ్మీర్ ప్రాంతంలో అనుక్షణం ప్రతిక్షణం పర్యవేక్షణ చేస్తుండడంలో అధికారులు వైఫల్యం చెందారని స్పష్టంగా తెలుస్తుంది.వైఫల్యాలపై అనురాలోచించి తగిన భద్రతతో దేగ కళ్ళతో ప్రజలకు,పర్యాటకులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వాలపై ఉన్నదన్నారు. పాకిస్తానీయులు ఆర్మీ దుస్తుల్లో ప్రవేశించి నిర్దాక్షంగా పర్యాటకులను హతమార్చడం ప్రతి ఒక్కయొక్క భారతీయులను కలచివేసిందని,ఈ ఘటనపై కేంద్రం ప్రభుత్వం చర్యలు తీసుకొని ఉగ్రవాదులను హతమార్చాలని బహుజన టైమ్స్ ఎండీ,ఎడిటర్ హెచ్.దుర్గాప్రసాద్ తన మనోభావాన్ని తెలియజేశారు

# మంచినీరే సర్వరోగ నివారిణి

**-అడాప్ట్ ఏ విలేజ్- గ్లోబల్ ఫౌండేషన్ సీమ ఇన్చార్జి డాక్టర్ రవి రాజు**

**-ఉద్యోగ ఉపాధికి కృషి**



తిరుపతి/హైదరాబాద్

: మానవ మనుగుడికి, సర్వరోగ నివారణకి మంచినీరే ప్రధానమని అడాప్ట్ ఏ విలేజ్ గ్లోబల్ ఫౌండేషన్ రాయలసీమ ఇన్చార్జి డాక్టర్ రవిరాజు, ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ ఫౌండర్ చైర్మన్ డాక్టర్ ఎన్ఎస్ వెంకటలక్ష్మి నరసింహారావు ( రమేష్ రాజు) పేర్కొన్నారు. శుక్రవారం చెర్లోపల్లి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో నేటి యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ధ్యేయంగా తమ సంస్థ కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. గ్లోబల్ ఫౌండేషన్ చైర్మన్ పండేటి భూపతి రాజు ఆధ్వర్యంలో రాయలసీమలోని పలు గ్రామాలను దత్తత తీసుకొని అక్కడి ప్రజలకు మౌలిక వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. తొమ్మిది లక్షల విలువ కలిగిన వాటర్ ప్లాంట్ ను వాళ్లు ప్రారంభించారు. నేటి పరిస్థితులలో మోకాళ్ళ నొప్పులు ఇతర జబ్బులు రాకుండా ఉండాలంటే స్వచ్ఛమైన నీరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో శాన్వి ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ కొండూరు శరత్ కుమార్ రాజు, చేజర్ల సుబ్రహ్మణ్యం రాజు కోనేటి రవిరాజు, శివరామరాజు, అంజన రాజు, విశ్వనాథ్ రాజు, జై కృష్ణంరాజు, వెంకటయ్య నాయుడు, సురేష్ రాజు, నరసింహారాజు, శ్యామల అరుణ ఇందిరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చిప్పగిరి లక్ష్మీనారాయణ హత్య చేసిన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన కర్నూల్ అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా







కర్నూలు జిల్లా (ఆలూరు నియోజకవర్గం యాంకర్ పార్ట్

కర్నూలుజిల్లా, అనంతపురం జిల్లా సరిహద్దు ప్రాంతంలో గుంతకల్ రైల్వే బ్రిడ్జి కింద

చిప్పగిరి ఎమ్మార్పీఎస్ నేత , ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి లక్ష్మీనారాయణ హత్య సంచలం రేపిన కేసును చేదించిన ఆలూరు పోలీసులు చేదించారు. గుంతకల్లు శివారులో టిప్పర్ తో ఢీకొట్టి లక్ష్మీనారాయణ ను హత్య చేసిన ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. అడిషనల్ ఎస్పీ హుస్సేన్ పీరా ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ముద్దాయిలను మీడియాకు చూపించారు. హత్యకు గల కారణాలను అడిషనల్ ఎస్పీ మీడియాకు వివరించారు.గుంతకల్లుకు చెందిన గౌసియా కు, లక్ష్మినారాయణకు మధ్య భూవివాదం కారణమన్నారు. గౌసియా ఇప్పటికే పలు కేసుల్లో నిందితురాలు అని,మృతుడు లక్ష్మీనారాయణ కూడా 2006 లో వైకుంఠం శ్రీరాములు హత్య కేసులో నిందితుడు అని, వీరిద్దరి మధ్య ఆలూరు రోడ్డునందు గాయతి ఫంక్షన్ హాల్ నందు గల 1 ఎకరా 10 సెంట్ల ఇళ్ల స్థలాల భూమి, సిద్దార్థ కాలని ఏకారాల దేవాదాయ భూమి,పెద్దన్నకు సంభందించిన 8 ఎకరాల భూమి, కొనకొండ్లకు సంబంధించిన ఇద్దరు వ్యక్తుల మధ్య అక్రమసంబందానికి సంబంధించిన వ్యవహారము, మృతుడు ముద్దాయిలపై బనాయించిన %ాజ/ ూ% కేసులతో పాటు పలు కేసులు, మృతునికి మరియు ముద్దాయిలకు మధ్య పలు లెక్కలేనన్ని వివాధాలు ఉన్నాయని తెలిపారు. విషయాలపై కక్ష పెంచుకొని ఎలాగైనా చిప్పగిరి లక్ష్మినారాయణను అంతమొందించాలనే ఉద్దేశంతో రెండు

నెలల క్రితం గుంతకల్లు కు చెందిన పెద్దన్న, రాజేష్, గౌసియా అను ముగ్గురు టిప్పర్ ను కొని పైన తెలిపిన ముద్దాయిలు అందరూ 27.04.25 న ఉదయం ప్రధాన ముద్దాయి పెద్దన్న ఇంటి వద్ద సమావేశమై ఎవరెవరు హత్యలో ఏ విధంగా పాల్గొనాలో పథకము రచించి అనుకొన్న పథకము ప్రకారము పై ముద్దాయిలలో రాజేష్ మృతుడు చిప్పగిరి లక్ష్మినారాయణను అనుసరిస్తూ రాగా అప్పటికే మేకల శ్రీనివాసులు మరియు ధర్మ లు టిప్పర్‌తో రైల్వే బ్రిడ్జ్ వద్ద వేచివుండగా, ముద్దాయి రాము మార్గమధ్యములో వుంటూ మృతుడు చిప్పగిరి లక్ష్మినారాయణ కదలికలు టిప్పర్ డ్రైవర్ అయిన మేకల శ్రీనివాసులుకు ఫోన్లో ఇవ్వగా, మిగిలిన ముద్దాయిలు

అందరూ పెద్దన్న

తో కలసి నేరస్థలములో ఉండగా, మృతుడు తన ఇన్నోవా కారులో రైల్వే బ్రిడ్జ్ వద్ద గల స్పీడ్ బ్రేకర్ వద్దకు రాగానే మేకల శ్రీనివాసులు టిప్పర్ ను అతివేగనగా నడుపుకొంటూ మృతుడిని చంపాలనే ఉద్దేశ్యముతో గుద్దగా మృతుని కారు రోడ్డుకు ప్రక్కన పడగా, అప్పటికే అక్కడ వేచివున్న ముద్దాయి పెద్దన్న తన.వెంట తెచ్చుకొన్న వేటకొడవలితో పిడి తిప్పి, వద్దే నవీన్ తన వెంట తెచ్చుకొన్న ఇనుప రాడ్ తో కారు పగులగొట్టగా, వద్దే నవీస్ ఇనుప రాడ్ తో మృతుని తలపైన కొట్టగా అపుడు పెద్దన్న తన చేతిలోని కొడవలితో.మృతిని తలపై నరకగా, మిగిలిన ముద్దాయిలు నేరస్థలములో వుండి చుట్టుప్రక్కల ఎవరు రాకుండా, జాగ్రత్త.వహించి ఆ తరువాత ముద్దాయిలు అందరూ అక్కడనుండి పారిపోయినారు. ఈ కేసు లో ముగ్గురు చెందుతున్న అరెస్టు చేశామని వీరితోపాటు ఇంకా కొంతమంది ముద్దాయి లను అరెస్ట్ చేయాల్సి ఉంది. ఈ కేసు.నందు ప్రథమ సమాచార నివేదిక లో పేర్కొన్న ముద్దాయిలపై మాకు ఎటువంటి ఆధారాలు ఇప్పటివరకు.లభించలేదు. ఈ హత్య కేసులో లోతైన దర్యాప్తు చేసి ఎవరు ఉన్నా కూడా ఖచ్చితంగా శిక్ష పడేలా చర్యలు.తీసుకొంటామని అడిషనల్ ఎస్పి హుస్సేన్ పీరా , డిఎస్పి వెంకటరామయ్య తెలిపారు.

బైట్...1. హుస్సేన్ పీరా... అడిషనల్ ఎస్పీ కర్నూల్.

# ట్రాక్టర్లను మాయ చేసిన మట్టి మాఫియా

**-గుడివాడ మండలం రామనపూడి లో విచిత్రమైన సంఘటన**



(గుడివాడ

లిఅనుమతులు లేకుండా మట్టి తవుతున్నారంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు వచ్చిన హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్ కళ్ళు కప్పి ట్రాక్టర్లను మాయం చేసిన మట్టి నిర్వాహకులు రామన్నపూడిలో అనుమతులు లేకుండా మట్టి తవ్వకాలు జరుపుతున్న ప్రొక్లైన్ ను రెండు లోడు ట్రాక్టర్లను అడ్డుకున్న పోలీసులు. ట్రాక్టర్లను సచివాలయం వద్ద నిలుపుదల చేసి డ్రైవర్ల యొక్క సెల్ ఫోన్ లను తీసుకుని కొద్ది దూరంలో మట్టి తవ్వుతున్న ప్రొక్లయన్ వద్దకు వెళ్లి రోడ్డుమీదకు రప్పించిన అనంతరం సచివాలయం వద్ద నిలుపుదల చేసిన రెండు లోడు ట్రాక్టర్లను స్టేషన్కు తరలించమని డ్రైవర్లకు చెప్పేందుకు కానిస్టేబుల్ వెళ్ళగా కనిపించని ట్రాక్టర్లు.పోలీసుల కళ్ళు కప్పి లోడు ట్రాక్టర్లను తరలించేసిన నిర్వాహకులు దీనితో అగ్గి మీద గుగ్గిలం అయిన హెడ్ కానిస్టేబుల్.

# %వీ=ూూ% అధినేత పద్మశ్రీ మంద కృష్ణ మాదిగని కలసిన ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్.



(హైదరాబాద్

ఈనెల 16 న డొక్కా మాణిక్య వరప్రసాద్, శ్రీమతి ఎమిలి గార్ల ఏకైక కుమార్తె దివ్య వివాహం గుంటూరు జిల్లాలో జరగనుంది. ఈ సందర్భంగా వివాహ ఆహ్వాన పత్రికను గౌ శ్రీ మంద కృష్ణ మాదిగ కి అందించి, వివాహానికి విచ్చేసి వధూవరులను ఆశీర్వదించాలని మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్య వరప్రసాద్ కోరారు అందుకు సంతోషించిన మంద కృష్ణ మాదిగ గారు వివాహానికి తప్పనిసరిగా వస్తానని తెలిపారు ఈ వివాహం రాత్రి 8-22 నిమిషాలకు "శ్రీ "కన్వెన్షన్ హాల్ ఇన్నర్ రింగ్ రోడ్, గుంటూరు టౌన్ లో జరుగుతున్నట్లు డొక్కా మాణిక్య వరప్రసాద్ తెలియజేశారు.ఈ సందర్భంగా ఇరువురు ఆత్మీయంగా పలు అంశాల మీద మాట్లాడుకున్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ కు వేతనాలు చెల్లించాలని డి ఆర్ డి ఓ.. పీడీ కి వినతి పత్రం అందజేశారు

(జగిత్యాల జిల్లా

ఉపాధి హామీ పథకం లో పని చేస్తున్న తమకు నాలుగు నెలలు జీతాలు రాక ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కుటుంబాలు రోడ్డున పడ్డారు. జగిత్యాల జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ జిల్లా అధ్యక్షులు గడ్డం. రమేష్ . ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు జగిత్యాల జిల్లా రఘు వరుణ్ కు జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం సభ్యులు అందరూ కలసి పీడీ కి సమస్య పట్ల వినతి పత్రం అందజేశారు. పీడీ తక్షణం స్పందించి సంబంధిత కమిషనర్ దృష్టి కీ తీసుకెళ్ళి తోదరలో నే జీతాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గడ్డం. రమేష్ మాట్లాడుతూ గ్రామాల్లో జాబ్ కార్డు కలిగిన ప్రతి కూలీ కుటుంబం పనికి తీసుకువెళ్ళి పనులు చేస్తు చాల రకాల రిజిస్టర్ రాస్తూ ప్రభుత్వ పథకాలు అమలు అయ్యే విధంగా యండకు వనకు. చెట్టు గుట్ట రోడ్డు. కుంటలో బాధ్యతగా పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్ ను ప్రభుత్వం పట్టించుకోకపోవటం దారుణమన్నారు.ప్రభుత్వం వెంటనే మా బాధలు అర్థం చేసుకొని వెంటనే మా వేతనాలు చెల్లించాలని ముఖ్యమంత్రి రెవెంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమ లో జిల్లా ఫీల్డ్ అసిస్టెంట్ ప్రెసిడెంట్. గడ్డం.రమేష్.జిల్లా ప్రధాన కార్యదర్శి రాజా గౌడ్. మహేష్. తిరుపతి. లక్ష్మణ్. రేవతి. జిల్లా ఫీల్డ్ అస్టిటంట్లు కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గోన్నారు.






# ఇంకా భారత్‌లోనే పహల్గాం ఉగ్రవాదులు! దక్షిణ కశ్మీర్ అడవుల్లో దాక్కున్న ముష్కరులు!!

(పహల్గాం

పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొన్న ఉగ్రవాదుల ఆచూకీ కోసం భద్రత బలగాలు ముమ్మరంగా గాలిస్తున్నాయి.వీరి జాడ కోసం జల్లెడ పట్టి అణువణువు శోధిస్తున్నాయి. అయితే, దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులు ఇంకా దేశం విడిచి పారిపోలేదని జాతీయ పరిశోధన సంస్థ (%చీజూ%)వెల్లడించింది. వీరంతా జమ్ము కశ్మీర్‌లోనే దాక్కొని ఉన్నట్లు %చీజూ% అధికారులు అనుమానిస్తున్నారు. దక్షిణ కశ్మీర్‌లోని అటవీ ప్రాంతాల్లో ముష్కరులు తలదాచుకుంటున్నట్లు %చీజూ% తెలిపింది. పర్యాటకులపై దాడి చేసిన అనంతరం వీరంతా అటవీ ప్రాంతంలోకి వెళ్లి దాక్కున్నట్లు బలమైన ఆధారాలు ఉన్నాయని %చీజూ% అధికారులు చెప్పారు.ఆహారం, ఇతర అవసరమైన సామగ్రి ముష్కరుల వద్ద ఉన్నట్లు అనుమానిస్తున్నారు. అంతేకాదు ఆ ప్రాంతాల్లో మరింత మంది ఉగ్రవాదులు దాక్కొని ఉన్నట్లు తమకు విశ్వసనీయ సమాచారం ఉందని %చీజూ% అధికారులు తెలిపారు

# శ్రీ బసవేశ్వర స్వామి మహా రథోత్సవం సందర్భంగా స్వామివారి మేటి కుంభం ఊరేగింపులో పాల్గొన్న ఆలూరు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు నారాయణ









ఆలూరు నియోజకవర్గం గుమ్మనూరు గ్రామంలో శ్రీ బసవేశ్వర స్వామి మహా రథోత్సవం సందర్భంగా ముందుగా బసవేశ్వర స్వామి మేటి కుంభం కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమం గుమ్మనూరు నారాయణ చేతుల మీదుగా మేటి కుంభం కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం. గుమ్మనూరు ఈశ్వర్. సోదరులు గుమ్మనూరు శ్రీనివాసులు , గుమ్మనూరు.నారాయణస్వామి, గుమ్మనూరు నారాయణ, పాల్గొని శ్రీ బసవేశ్వర స్వామి వారి రథోత్సవాన్ని లాగి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.